www.prajasakti.com

ప్రజాశక్తి

శుక్రవారం 25 జులై 2025 | 5 | డాక్టర్ బిఆర్.అంబేద్కర్ కోనసీమ

పెండింగ్ ప్రాజెక్టులపై ఓఎన్‌జిసి ఇడితో సమీక్ష

ప్రజాశక్తి - పి.గన్నవరం

రాజమహేంద్రవరం ఓఎన్‌జిసి ప్రధాన కార్యాలయంలో ఇడి, హెచ్‌ఆర్ విభాగాధికారులను ఎంఎల్ఎ గిడ్డి సత్యనారాయణ గురువారం కలిశారు. నియోజకవర్గంలో ఓఎన్‌జిసి ఆధ్వర్యంలో చేపట్టి పూర్తికాని పెండింగ్ ప్రాజెక్టులపై సమీక్ష జరిపినట్లు తెలిపారు. ప్రజలకు అవసరమైన మౌలిక వసతులు అందేలా చర్యలు తీసుకోవాలని, నిరుద్యోగ సమస్యను పరిష్కరించాలని, గ్యాస్ ఆధారిత పరిశ్రమలు ఏర్పాటు ద్వారా స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు కల్పన తదితర అంశాలపై చర్చించారు. ఈ అంశాలపై ఓఎన్ జిసి ఈడి సానుకూలంగా స్పందించి త్వరలో చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారని ఎంఎల్ఎ తెలిపారు. ఆయన వెంట రజ్జీ ఉన్నారు.

అధికారులతో మాట్లాడుతున్న ఎంఎల్ఎ గిడ్డి

అటకెక్కిన కార్పొరేషన్ రుణాలు

- ఉపాధి యూనిట్ల కోసం నిరీక్షణ
- ఉమ్మడి జిల్లాలో1.11 లక్షల దరఖాస్తులు
- బిసి, ఇబిసి నిరుద్యోగుల ఎదురుచూపులు
- ఆదిలోనే నిలిచిపోయిన ఎస్‌సి రుణాలు

ఈ ఏడాది వివిధ కార్పొరేషన్ల ద్వారా రుణాలిచ్చి యువతను ఆర్థికంగా బలోపేతం చేస్తామంటూ కూటమి ప్రభుత్వ హామీ ఆర్భాటపు ప్రకటనలకే పరిమితమైంది. ఎస్‌సి, ఎస్‌టి, బిసి, మైనార్టీ కార్పొరేషన్ల ద్వారా రుణాల మంజూరు ప్రక్రియ ప్రహసనంగా మారింది. ఎస్‌సి కార్పొరేషన్ రుణాల ప్రక్రియ దరఖాస్తుల దశలోనే నిలిచిపోగా..బిసిల రుణాలకు సంబంధించి లబ్ధిదారుల ఎంపిక పూర్తయినా సబ్సిడీ నగదు మంజూరు చేయకుండా కాలయాపన చేస్తోంది. కూటమి ప్రభుత్వ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చి రెండు ఆర్థిక సంవత్సరాలు పూర్తవుతున్నా కార్పొరేషన్ రుణాలు ఎండమావిగానే మిగిలాయని నిరుద్యోగ యువత ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

ప్రజాశక్తి - రాజోలు

నిరుద్యోగులకు స్వయం ఉపాధిని కల్పించి ప్రోత్సహించే దిశగా ప్రవేశపెట్టిన ప్రభుత్వ బిసి స్వయం ఉపాధి రుణాల పథకం ప్రస్తుతం ముందుకు సాగడం లేదు. ప్రభుత్వ ఆదేశాల్లో భాగంగా తాత్కాలికంగా రుణాల మంజూరుకు బ్రేక్ వేసినట్లు తెలుస్తోంది. దీంతో జిల్లాలో సదరు రుణాల కోసం దరఖాస్తులు చేసుకొని ఎంపికైన లబ్ధిదారులు రుణాల సబ్సిడీ కోసం ఆశగా ఎదురు చూడాల్సి వస్తున్న దుస్థితి జిల్లాలో బీసీ కార్పొరేషన్ నుంచి ఎదురవుతుంది. గడిచిన గత ఐదేళ్లలో గత ప్రభుత్వం బిసిలకు కార్పొరేషన్ ద్వారా రుణాలను మంజూరు చేసే ప్రక్రియను సంపూర్ణంగా నిలిపివేసింది. నూతన ప్రభుత్వం ఏర్పాటయ్యాక బీసీ కార్పొరేషన్ ద్వారా స్వయం ఉపాధి రుణాలకు నోటిఫికేషన్ ను ఈ ఏడాది మార్చి నెలలో విడుదల చేసింది. జిల్లాలో ఉన్నత చదువులు చదివి ఉపాధి లేక ప్రభుత్వ సహాయ సహకారాల కోసం ఎదురు చేస్తున్న నిరుద్యోగులకు బిసి కార్పొరేషన్ ద్వారా రుణాల మంజూరు కోసం ఇచ్చిన నోటిఫికేషన్ నిరుద్యోగుల్లో ఆశలను చిగురించేలా చేసింది. ఈ మేరకు జిల్లాలో పెద్ద ఎత్తున బిసి సామాజిక తరగతికి చెందిన వివిధ కులాల యువకులు రుణాల కోసం దరఖాస్తులు చేసుకున్నారు. ఈ మేరకు వివిధ పట్టణాల్లో కార్పొరేషన్లు మున్సిపాలిటీల ద్వారా గ్రామాలలో ఎంపిడిఒ కార్యాలయాల ద్వారా దరఖాస్తులను ఆన్లైన్ విధానంలో స్వీకరించారు. వచ్చిన దరఖాస్తులకు కౌన్సిలింగ్ లను కూడా పూర్తిచేసి అర్హులైన లబ్ధిదారుల తుది జాబితాను జిల్లా ఉన్నతాధికారులు ఎంపిక చేశారు. ఈమేరకు కాకినాడ, బీఆర్ అంబేద్కర్ కోనసీమ, తూర్పుగోదావరి జిల్లాలకు రూ.184.44 కోట్లతో 7,145 యూనిట్లు మంజూరు చేసింది. నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించేందుకు కార్పొరేషన్ రుణాలు ఇస్తున్నట్లు కూటమి ప్రభుత్వం ఆర్భాటంగా ప్రకటించి,ఆదిలోనే నిలిపివేయారు.

స్వయం ఉపాధి రుణాలు ఇలా..!

ఫ్లవర్ బొకే మేకింగ్ అండ్ డెకరేషన్, వర్మీకంపోస్టు అండ్ ఆర్గానిక్ మాన్యూర్, ప్లంబింగ్ అండ్ ఎలక్ట్రీషియన్ సర్వీసెస్, వాటర్ రీసైక్లింగ్, మొబైల్ రిపేరింగ్, సోప్ అండ్ డిటర్జెంట్ మేకింగ్, వెల్డింగ్ అండ్ ఫాబ్రికేషన్ యూనిట్, సోలార్ ఎనర్జీ సెల్స్, ప్రమోషన్, ఫొటోగ్రఫీ, వీడియోగ్రఫీ, జనరిక్ మందుల దుకాణాలు, బ్యాటరీ ఆటోలు, బేకరీలు తదితర సెక్టార్ల ద్వారా రుణాలు అందించేందుకు ప్రభుత్వం నిర్ణయించింది. ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాకు 7,303 యూనిట్లు కేటాయించారు. స్వయం ఉపాధి యూని ట్లకు వీలుగా 50 శాతం సబ్సిడీతో రుణం ఇప్పించాలని నిర్ణయించింది.ఈ పథకానికి ఉమ్మడి జిల్లా నుంచి భారీ గా స్పందన వచ్చింది. మంజూరైన యూనిట్లు 7,303 దరఖాస్తు చేసుకున్నవారు 1.11 లక్షల మంది.ఎలాగైనా పథకం తమకే దక్కాలని అనేక మంది ఎమ్మెల్యేలు, మంత్రులతో సిఫార్సు చేయించారు. దరఖాస్తులన్నీ పరిశీలించిన అధికారులు ఉమ్మడి జిల్లావ్యాప్తంగా 7,303 మంది లబ్ధిదారులను అతికష్టంపై ఎంపిక చేశారు. కాకినాడ జిల్లా నుంచి 2,684 మంది, తూర్పుగోదావరి జిల్లాలో 2,314, కోనసీమ జిల్లా నుంచి 2,305 మందిని ఎంపిక చేశారు. వీరికి ప్రభుత్వం తరఫున సబ్సిడీ అందేలా ప్రభుత్వానికి ప్రతి పాదనలు పంపారు.వీరందరికి బ్యాంకు రుణాలు అందేలా ఆయా మండలాల్లో ఎండీవోలు సంబంధిత బ్యాంకు బ్రాంచ్ లకు సిఫార్సు చేశారు.సబ్సిడీ పోను మిగిలిన సగం రుణం కింద ఇవ్వాలని యూనిట్ల వివరాలతో పంపించారు.కానీ ఇప్పటి ఒకరు ఒక్కరికి రుణం మంజూరు కాలేదు.

-రుణాల మంజూరులో మీనమేషాలు

ప్రస్తుత రుణాల సొమ్ము ఆధారంగా మూడు స్లాబ్ లను నిర్ణయించారు. కాగా ఆ స్లాబ్ లను తాజాగా మార్పులు చేసే దిశగా ప్రభుత్వం ప్రయత్నాలు సాగిస్తున్నట్లు సమాచారం. ప్రస్తుత రుణాల సబ్సిడీని గరిష్టంగా 35 శాతం నిర్ణయించింది. కాగా తాజాగా స్లాబ్లను తొలగించి అన్ని రుణాలకు గరిష్టంగా 50 శాతానికి సబ్సిడీని పెంచి గరిష్టంగా రుణం సొమ్ము రూ.2 లక్షలు మించకుండా ఉండేలా యోచిస్తున్నట్లు సమాచారం. ఈ నేపథ్యంలో రుణాలు తమకు సకాలంలో అందుతాయో లేదో నన్న ఆయోమయంలో లబ్ధిదారులు ఆందోళన చెందుతున్నారు. వెంటనే రుణాలను మంజూరు చేయాలని కోరుతున్నారు.

అర్హుల జాబితాను అధికారులకు పంపాం

రాజోలులో 16 గ్రామాలలో కాపు కార్పొరేషన్ కు 516 మంది దరఖాస్తు చేసుకోగా 389 మందిని అర్హులుగా, బిసి కార్పొరేషన్ కు 633 మంది దరఖాస్తు చేయగా 475 మంది అర్హులుగా తేల్చాము. బిసి స్వయం ఉపాధి రుణాల అర్హుల జాబితా ప్రొసీడింగ్స్‌ను బిసి కార్పొరేషన్ ఉన్నతాధికారులకు పంపాము. సబ్సిడీని గరిష్టంగా పెంచే యోచనను ప్రభుత్వం చేస్తుంది.తాత్కాలికంగా ప్రస్తుతం రుణాల మంజూరు ప్రక్రియను నిలుపుదల చేయాలని ఉన్నతాధికారులు పేర్కొన్నారు.

- వెంకటేశ్వరరావు, ఎంపిడిఒ రాజోలు

ఎడతెరపిలేని వర్షం

ముమ్మరంగా వరి నాట్లు
పొంగి పొర్లుతున్న పంట కాలువలు

ప్రజాశక్తి - రామచంద్రపురం

అల్పపీడన ప్రభావంతో కురుస్తున్న వర్షాలు గురువారం ఉదయం నుంచి సాయంత్రం వరకు ఈదురు గాలులతో ఎడతెరిపి లేకుండా వాన కురిసింది. భారీ వర్షాలకు తొలకరి పంట పనులు వేగం పుంజుకున్నాయి. దీంతో వరి నాట్లు ముమ్మరంగా కొనసాగుతున్నాయి. వరి నాట్లకు మహిళా కూలీలకు డిమాండ్ పెరగడంతో వారికి రూ.500 చొప్పున కూలి చెల్లిస్తూ నాట్లు వేయిస్తున్నారు. కె.గంగవరం మండలం రామచంద్రపురం మండలాల్లో సుమారు 70 శాతం వరి నాట్లు పూర్తయినట్లు అధికారులు అంచనా వేశారు. మరోవైపు ఎడతెరిపి లేకుండా కుర్తున్న వర్షాలకు సామాన్యులు ఇక్కట్లకు గురయ్యారు. మార్కెట్లకు జనసంచారం లేక వెల వెల పోయాయి. చాలావరకు వ్యాపార వాణిజ్య సంస్థలు మూత పడ్డాయి. భారీ వర్షాలకు పంట కాలవల్లో వర్షం నీరు అధికంగా చేరడంతో కాలువలని పొంగిపొర్లుతు న్నాయి. మరో మూడు రోజులపాటు భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ ప్రకటించడంతో తొలకరి పంట పనులు మొత్తం పూర్తయ్యే అవకాశం కనిపిస్తుంది. భారీ వర్షాలతో శివారు ప్రాంతాల భూములకు సాగునీరు పుష్కలంగా అందుతుంది. ఇక పాఠశాలలకు వెళ్లే విద్యార్థులు నిత్యావసరాలకు వెళ్లే సామాన్యులు వర్షాలకు ఇబ్బందులకు గురయ్యారు. పలుచోట్ల విద్యుత్తు సరఫరాకు వర్షాల అంతరాయం కలిగించాయి భారీ గాలులతో పలుచోట్ల విద్యుత్ తీగలు తెగిపోవడంతో సిబ్బంది అప్రమత్తంగా పనిచేస్తున్నారు.

వర్షాలకు ముమ్మరంగా కొనసాగుతున్న వరి నాట్లు

స్వాతంత్ర్య దినోత్సవ ఏర్పాట్లపై సమీక్ష

ప్రజాశక్తి - అమలాపురం

స్వాతంత్ర దినోత్స ఏర్పాట్లపై గురువారం జిల్లా స్థాయి అధి కారులతో కలెక్టర్ ఆర్.మహేష్‌కుమార్ సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ ప్రతి ఈవెంట్ సజా వుగా నిర్దేశిత వ్యవధిలో నిర్వహించేందుకు కమిటీని ఏర్పాటు చేయాలని సూచిం చారు. సంక్షేమ శాఖలు తమ పరిధిలోని సంక్షేమ పథకాల అమలు తీరు ప్రస్ఫుటంగా ప్రతి బింబిం చేలా శకటాలను రూపొం దించి ఉత్తమమైన ప్రదర్శ నలు నిర్వహించాలన్నారు. విద్యాశాఖ సాంస్కృతిక కార్యక్రమాలను చేపట్టాలని పోలీస్ శాఖ జిఎంసి బాల యోగి స్టేడియం నందు పెరేడ్ నిర్వహణ,జాతీయ పతాక కవాతు గౌరవ వందన స్వీకరణ శాంతి భద్రతల పరిరక్షణ, ట్రాఫిక్ నియంత్రణ పార్కింగ్ వంటి చర్యలు చేపట్టాల న్నారు. జీరో పేదరికం సాధ నకై రూపొందించిన పి4 పథకం అమలుపై ప్రత్యేక పోకస్ పెట్టి శకటాన్ని అద్భుతంగా తీర్చిదిద్దాలని సూచించారు అదేవిధంగా విదేశాలకు ఉద్యోగరీత్యా వలసలు వెళ్లే కోనసీమ ప్రజల సౌకర్యార్థం దిక్సూచిగా, జిల్లాకే తలమాని కంగా నిలిచేలా స్థానిక కలెక్టరేట్లో నెలకొల్పిన కోనసీమ సెంటర్ ఫర్ మైగ్రేషన్ కేంద్ర కార్యకలా పాలపై ఒక శకటాన్ని రూపొందించాలని సూచిం చారుఅన్ని రకాల ఈవెంట్లు క్రియేటివిటీని తలపించే విధంగా వినూత్నం గా నిర్వహించాలన్నారు. వివిధ శాఖలలో విధి నిర్వహణలో ఉత్తమ సేవలం దించిన సిబ్బందికి ప్రశంసా పత్రాల జారీకై త్రిసభ్య కమిటీని నియమిం చామన్నారు. ప్రతి శాఖలో ఉత్తమ సేవలందించిన ఇరువురికి మాత్రమే ప్రశంసా పత్రాలు జారీ కొరకు ప్రతిపాదనలు పంపాలన్నారు. కార్య క్రమంలో జెసి టి.నిషాంతి, ఎస్‌పి బి.కృష్ణారావు, డి ఆర్ఒ బిఎల్ఎన్.రాజకుమారి అధికారులు పాల్గొన్నారు.

అధికారులతో మాట్లాడుతున్న కలెక్టర్ మహేష్‌కుమార్

రాయితీపై సోలార్ యూనిట్లు

ప్రజాశక్తి - ఆలమూరు

ఎస్‌సి, ఎస్‌టిలకు నూరు శాతం రాయితీతో సోలార్ విద్యుత్ యూనిట్లు మంజూరు చేస్తున్నట్లు ఎంపిడిఒ ఎ.రాజు, విద్యుత్ శాఖ ఎఇ దుర్గాప్రసాద్ తెలిపారు. ఈ మేరకు గురువారం వారి ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని ఎస్‌సి కాలనీలతో అవగాహన కల్పించారు. అలాగే మండల పరిధి 18 గ్రామాలలో ఆయా సామాజిక కాలనీల్లో ఇంటింటికి వెళ్లి వారు అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో లైన్ ఇన్స్పెక్టర్ సత్యనారాయణ, లైన్మెన్ గంటి శ్రీనివాస్, టిడిపి ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు సాలి సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు వైద్య పరీక్షలు

ప్రజాశక్తి - కపిలేశ్వరపురం

అంగన్‌వాడీ, పాఠశాలల్లో విద్యార్థులకు గురువారం వైద్య పరీక్షలు నిర్వహించారు. అంగర పిహెచ్‌సి వైద్యాధికారి డాక్టర్ పిఎంఎస్ డి.రత్నకుమారి పర్యవేక్షణలో 1 తరగతి నుంచి 10 తరగతి వరకు ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు ఆరోగ్య తనిఖీ నిర్వహించినట్లు తెలిపారు. ఆరోగ్య అం శాలపై అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఎంపిహెచ్ఇఒ జె.మల్లి కార్జునుడు, డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ బి.రామారావు తదితరులు పాల్గొన్నారు.

హుండీలను లెక్కిస్తున్న సిబ్బంది

వెంకన్న హుండీ ఆదాయం రూ.1. 52 కోట్లు

ప్రజాశక్తి - ఆత్రేయపురం

వాడపల్లి వెంకటేశ్వర స్వామి హుండీ ఆదాయాన్ని కొత్తపేట మందేశ్వర స్వామి ఆలయ అసిస్టెంట్ కమిషనర్ డి.సురేష్ బాబు పర్యవేక్షణలో గురువారం లెక్కించారు. 28 రోజులకు గాను రూ.1.52 కోట్లు 47 గ్రాముల బంగారం, 1.6 కేజీల వెండి, విదేశీ కరెన్సీ సమకూరినట్లు ఆలయ డిప్యూటీ కమిషనర్, ఇఒ నల్లం సూర్య చక్రధరరావు తెలిపారు. కార్యక్రమంలో దేవాదాయ ధర్మాదాయ శాఖ తనిఖీదారుగా టివిఎస్ ఆర్.ప్రసాద్, గ్రామస్తులు, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

ఆలయాలకు నిధుల మంజూరు

ప్రజాశక్తి - ముమ్మిడివరం

నియోజకవర్గ వ్యాప్తంగా పలు చోట్ల ఆలయాల నిర్మాణానికి రూ.5.60 కోట్ల నిధులు మంజూరయ్యాయని ఎంఎల్ఎ, ప్రభుత్వ విప్ దాట్ల సుబ్బరాజు గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ని ఐ.పోలవరం మండలం మురమళ్ళలో వీరేశ్వర స్వామి దేవస్థానం పునరుద్ధరణకు రూ.4 కోట్లు, ఠానేలంక గ్రామంలో ఉన్న శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం నిర్మాణానికి రూ.కోటి, ఇంజరం గ్రామంలో ఉన్న శ్రీ పరదేశమ్మ దేవస్థాన నిర్మాణానికి రూ.60 లక్షల నిధులు మంజూరు అయినట్లు ఎంఎల్ఎ తెలిపారు.

కార్టూ'నిజం'

మిడ్డే మీల్స్ కార్మికులకు వేతనాలు పెంచాలి

ప్రజాశక్తి - కపిలేశ్వరపురం

మధ్యాహ్న భోజన పథకం కార్మికులకు వేతనాలు పెంచి ప్రతి నెల సక్రమంగా వేతనాలు చెల్లించాలని సిఐటియు జిల్లా కోశాధికారి కె.కృష్ణవేణి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం కపిలేశ్వరపురం మండల పరిధి అంగర జడ్‌పి ఉన్నత పాఠశాల ఆవరణలో మధ్యాహ్న భోజన పథకం కార్మికుల మండల విస్తృత సమావేశం జరిగింది. ఈ సమావేశంలో జిల్లా కోశాధికారి కృష్ణవేణి మాట్లాడుతూ 2002 నుండి మధ్యాహ్న భోజన పథకాన్ని ప్రభుత్వం ప్రారంభించి 23 సంవత్సరాలు అయినా నేటికీ కార్మికుల సమస్యలు ఏ ప్రభుత్వాలు కూడా పట్టించుకోలేదన్నారు. ఇచ్చి వేతనాలు కూడా అరకొర వేతనాలు చెల్లిస్తూ మధ్యాహ్నం భోజన పథకం కార్మికులను అనేక ఆర్థిక ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వాలు మారినప్పుడల్లా అనేక చోట్ల మధ్యాహ్న భోజన పథకం కార్మికులను తొలగిస్తున్నారని, వీటిని తక్షణము ఆపాలని ఆమె ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నిత్యావసర వస్తువుల ధరలు విపరీతంగా పెరిగిన పిల్లలకు ఇచ్చేది వంట బిల్లులు హైస్కూల్‌కి రూ.25, ఎలిమెంటరీ స్కూల్‌కి రూ.15 చెల్లించాలన్నారు. పిల్లలు లేక అనేక స్కూలు మూత పడుతున్నాయన్నారు. కొన్ని స్కూల్లు రెండు మూడు తరగతులు హైస్కూల్‌కి వెళ్లడం వల్ల అక్కడ కార్మికుల యొక్క ఉపాధి పోతుందన్నారు. ఆ పరిస్థితిలో మధ్యాహ్న భోజన కార్మికుల్ని మిర్జీ చేసిన స్కూల్ కి పంపించాలని ఆమె ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. అనంతరం నూతన కమిటీ ఎన్నిక జరిగింది.

అంగరలో మాట్లాడుతున్న సిఐటియు జిల్లా కోశాధికారి కృష్ణవేణి

బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులకు సత్కారం

ప్రజాశక్తి - ముమ్మిడివరం

విద్యార్థుల బంగారు భవిష్యత్ కు బాటలు వేసి,ఉత్తమ పౌరులు తీర్చి దిద్దేందుకు కృషి చేసి బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులను ఘనంగా సత్కరించారు. కొమానపల్లి జిల్లా ప్రజాపరిషత్ ఉన్నత పాఠశాలలో పనిచేసి సాధారణ బదిలీల్లో భాగంగా వేరే పాఠశాలకు బదిలీపై వెళ్ళిన దాట్ల రాజశేఖర్ వర్మ, పాము సత్యనారాయణ, గుత్తుల లక్ష్మీ మాణిక్యం టీచర్లను గురువారం పాఠశాల విద్యా కమిటీ, ఉపాధ్యాయులు, విద్యార్థులు సంయుక్తంగా సత్కరించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వి.శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఉపాధ్యాయులను ఎస్ఎంసి ఛైర్మన్ మారెళ్ల సూరిబాబు, మారెళ్ల శ్రీనివాసరావు ఉపాధ్యాయులను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఎస్.రాంబాబు, కెఎన్‌వి.త్రిమూర్తులు, ఆర్.నాగార్జున రావు, ఎస్ఎన్.మునే శ్వరారావు, పెమ్మాడి శ్రీనివాసరావు, సాధనాల శ్రీనివాసరావు, పి.వికాషిని, ప్రసాద్, కె.సూర్య నారాయ ణమ్మ, కె. నాగలక్ష్మి, పిటివిబి వర్మ, ఎస్.శ్రీనివాసరావు; విద్యార్థులు పాల్గొన్నారు.



కొమానపల్లిలో ఉపాధ్యాయులను సత్కరిస్తున్న విద్యాకమిటీ తదితరులు

కలుపు మొక్కల నివారణకు సూచనలు

ప్రజాశక్తి - ముమ్మిడివరం

వరి సాగులో కలుపు మొక్కల నియంత్రణకు యాజమాన్య, రసాయన పద్ధతులు పాటించడం ద్వారా పంటలను కాపాడుకోవాలని ఏరువాక కేంద్రం జిల్లా కో ఆర్డినేటర్ శాస్త్రవేత్త డాక్టర్ ఎం.నంద కిషోర్ గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. జిల్లా వ్యాప్తంగా రైతులు నారుమడి దశ నుంచి నాట్లు వేసే దశలో ఉన్నారని, కొన్ని ప్రాంతాల్లో నాట్లు పూర్తి అయ్యాయన్నారు.ఈ దశలో పంట ఎదుగుదలకు ప్రధాన ఆటంకంగా ఉన్న కలుపు మొక్కల నివారణకు రైతులు వ్యవసాయ అధికారులు సూచనలు పాటించి క్రింది రసాయన మందులు తగు మోతాదులో వాడాలని సూచించారు.నాట్లు వేసిన 3-5 రోజుల్లో ఏక వార్షిక గడ్డి జాతి నివారణకు బ్యూటాక్లోర్ లేదా ప్రేటి లాక్లోర్ ఎకరాకు 400 ఎం.ఎల్ పొలంలో నీరు పెట్టి, 20 కిలోల పొడి ఇసుకలో కలిపి పొలమంతా చల్లాలి,8-12 రోజుల్లో పైరాజో సల్ఫ్యూరాన్ ఇథైల్ ఎకరానికి 100గ్రాములు 200 లీటర్ల నీటి లో కలిపి పిచికారి చేయాలి, నాటిన 15-20 రోజుల మధ్యలో బిస్పైరి బాక్ సోడియం ఎకరాకు 100 ఎంఎల్ 200 లీటర్ల నీటి లో కలిపి పిచికారి చేయాలన్నారు. ఈ విధంగా ప్రతి దశలోనూ పంటను జాగ్రత్తగా పరిశీలించి జాగ్రత్తలు పాటిస్తే కలుపు నిర్మూలించవచ్చునన్నారు. రైతులు రెండు మూడు రకాల కలుపు మందులు కలిపి పిచికారీ చేయరాదని, దీనివల్ల రాబోవు సీజన్ లో కలుపు తీవ్రత ఉంటుందన్నారు.

నూకాంబిక ఆలయ అభివృద్ధికి చర్యలు

ప్రజాశక్తి - ఆలమూరు

మండలంలోని చింతలూరు శ్రీ నూకాంబిక దేవస్థానం ఆలయ అభివృద్ధికి ప్రత్యేక చర్యలు చేపట్టినట్లు ఆలయ ఇఒ ఉండవల్లి వీర్రాజు చౌదరి అన్నారు. ఈ మేరకు గురువారం ఆలయ ఆవరణలో ఆచార వ్యవహారాలలో భాగంగా పలు ప్రత్యేక పూజలు ఆయన ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆలయ ప్రాకారాలు నిర్మాణాలు పూర్తయినట్లు తెలిపారు అలాగే ఆలయ గోపురాలు నిర్మాణంలో ఉన్నాయని వాటి అభివృద్ధికి దాతలు సహకరించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు గన్ని వెంకట్రావు, మాజీ ఆలయ ఛైర్మన్ వైట్ల శేషుబాబు, గుమస్తా కృష్ణ పవన్, అటెండర్ వీరన్న, తదితరులు పాల్గొన్నారు.

కాటన్‌కు ఘన నివాళి

అంబాజీపేట ఎంపిడిఓ కార్యాలయం వద్ద కాటన్ వర్ధంతి

ప్రజాశక్తి - యంత్రాంగం

సర్ ఆర్థర్ కాటన్ వర్ధంతి సందర్భంగా గురువారం జిల్లాలో పలుచోట్ల ఆయన విగ్రహాలకు అధికారులు, నాయకులు పూలమాలు వేసిన నివాళులు అర్పించారు.

అంబాజీపేట: గోదావరి పరివాహక ప్రాంతాలను సస్యశ్యామలం చేసిన రైతు బాంధవుడు సర్ ఆర్థర్ కాటన్ దొర అని ఎంపిపి దొమ్మేటి వెంకటేశ్వరరావు అన్నారు. కాటన్ వర్ధంతి సందర్భంగా మండల పరిషత్ కార్యాలయం వద్ద కాటన్ విగ్రహానికి ఎంపిపి, ఎంపిడిఒ ఎపిఎల్.నరసింహం లు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఎంపిడిఒ మాట్లాడుతూ డెల్టా ప్రాంతాన్ని సస్యశ్యామలం చేసిన కాటన్ మహనీయుడు ప్రజల గుండెల్లో కొలువయ్యారని కొనియాడారు. కార్యక్రమంలో మండల విస్తరణాధికారి కె.శ్రీనివాస్, ఎంపిటిసి సమాఖ్య ముత్తాబత్తుల ప్రశాంత్, వాసంశెట్టి పెదబాబు, తదితరులు పాల్గొన్నారు.

మండపేట: పాలతోడు పంట కాలువ సమీపంలో సర్ ఆర్థర్ కాటన్ వర్ధంతి గురువారం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా కాటన్ దొర విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో ప్రభుత్వ గ్రామీణ వైద్యురాలు జెస్‌సి, ఎఎన్ఎం ప్రియాంక, ఆశాలు శేషారత్నం, పార్వతి, మేరీ లకు చీరలు, కాటన్ మేమెంటోలు, స్వీట్స్ అందజేసి సత్కరించారు. అలాగే పాలతోడు నీటి సంఘం అధ్యక్షులు బొబ్బిలి నాగేశ్వరరావు, వెలగతోడు సొసైటీ ఛైర్మన్ వల్లూరి వీర వెంకట సత్యనారాయణలను సత్కరించారు. కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ పిల్లా పద్మ వీరవెంకటరాజు, మాజీ ఎంపిటిసి సరాకుల అబ్బులు, నిమ్మలపూడి వీరన్న చౌదరి, యేలేటి వెంకటరావు, పిల్లా నాగేశ్వరరావు, పిల్లా శ్రీనివాస్, అన్నందేవుల వెంకటరావు తదితరులు, పాల్గొన్నారు.

పాలతోడులో కాటన్ విగ్రహం వద్ద పలువురికి సత్కారం

ప్రమాదాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

ప్రజాశక్తి - రామచంద్రపురం

రెవెన్యూ డివిజన్ పరిధిలో ఉన్న ప్రమాదకర పరిశ్రమల్లో ఎప్పటికప్పుడు మాక్ డ్రిల్ నిర్వహించాలని ఆర్‌డిఒ దేవరకొండ అఖిల అన్నారు. గురువారం రెవెన్యూ డివిజన్ కార్యాలయంలో పరిశ్రమల యాజమాన్యాల సంబంధిత అధికారులకు ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడారు. సంక్షోభ నివారణ కమిటీ, లోకల్ క్రైసిస్ గ్రూప్ సమావేశం అఖిల అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఆర్‌డిఒ మాట్లాడుతూ పరిశ్రమల సమీపాన ఉంటున్న ప్రజలకు ఆయా పరిశ్రమలల్లో సంభవించే ప్రమాదాలపై పూర్తి అవగాహన కల్పించాలని ,సంబంధిత అధికారులను ఆదేశించారు. కాకినాడకు చెందిన ఇన్‌స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ కె.రాంబాబు మాట్లాడుతూ ప్రమాదకర కర్మాగారాలలో తీసుకోవల్సిన భద్రతా ప్రమాణాలు, వివరించారు. ఈ కమిటీ ఆవశ్యకతపై అవగాహన ఆయన అవగాహన కల్పించారు. కార్యక్రమంలో రామచంద్రపురం, కె.గంగవరం, కాజులూరు మండలం ఎంపిడిఒలు, అగ్నిమాపక అధికారులు, మెడికల్ సిబ్బంది, పంచాయతీరాజ్ సిబ్బంది, ఇతర కమిటీ సభ్యులు, డివిజన్ పరిధిలో పరిశ్రమ ప్రతినిధులు పాల్గొన్నారు.

పరిశ్రమ యజమానులతో మాట్లాడుతున్న ఆర్‌డిఒ అఖిల

విద్యార్థులకు స్వీట్లు, విద్యాసామగ్రి పంపిణీ

ప్రజాశక్తి - ఆలమూరు

మండలంలోని జొన్నాడ ప్రాథమిక వ్యవసాయ సంఘం అధ్యక్షులు మేడపాటి రామారెడ్డి పుట్టినరోజు వేడుకలలో భాగంగా స్థానిక ఎస్‌డిఎస్ఎస్ఎన్ఆర్ జడ్‌పి ఉన్నత పాఠశాల లో డొక్కా సీతమ్మ మధ్యాన్న భోజన పథకంలో విద్యార్థులకు స్వీట్లు, పెరుగు స్పాన్సర్ చేశారు. అలాగే విద్యార్థులకు విద్యా సామగ్రి అందజేశారు. అనంతరం ఉత్తమ విద్యా పాఠాలు ప్రదర్శించి, ఉన్నత శిఖరాలు అధిరోహించాలని సొసైటీ ఛైర్మన్ రామారెడ్డి ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎంసి ఛైర్మన్ మెర్ల శ్రీనివాస్ చౌదరి, మేడపాటి నాగేంద్ర రెడ్డి, మేడపాటి మహేంద్రా రెడ్డి, మల్లిడి సూర్యనారాయణ రెడ్డి, నాంద్ర ఆదిరెడ్డి, తాడి రామకృష్ణా రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

స్వీట్లు, పెరుగు పంపిణీ చేస్తున్న సొసైటీ చైర్మన్ రామారెడ్డి

వాటర్ ట్యాంక్ క్లీనింగ్ చేస్తున్న సిబ్బంది

సర్పంచ్ ఆధ్వర్యంలో శానిటేషన్ పనులు

ప్రజాశక్తి - అయినవిల్లి

నేదునూరు పంచాయతీ పరిధిలోని అశోక్ నగర్ లో స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమం లో భాగంగా గ్రామ సర్పంచ్ గుమ్మడి ప్రసాద్ ఆధ్వర్యంలో గ్రామంలోని వాటర్ ట్యాంక్ లు క్లినింగ్ చేశారు. ఈ సందర్భంగా బ్లీచింగ్ చల్లారు. డ్రెయినేజీలో పేరుకుపోయి వ్యర్థాలను తొలగించి శానిటేషన్ చేశారు. ఈ సందర్భం గా సర్పంచ్ మాట్లాడుతూ గ్రామాల్లోని తడి చెత్త పొడి చెత్త వేరుచేసి పారిశుధ్య వాహనం వచ్చినప్పుడు పారిశుధ్య కార్మికులకు అందించాలన్నారు. ప్లాస్టిక్ వాడడం వలన ప్రకృతికి మానవ సమాజానికి ముప్పు పొంచి ఉందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి అన్వర్ పారిశుధ్య కార్మికులు పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

రోడ్డు పనులు ప్రారంభం

ప్రజాశక్తి - సఖినేటిపల్లి

మండలంలోని సఖినేటిపల్లి గ్రామం సత్తిరేవు నుండి లాకుపేట వరకు బిటి రోడ్డు నిర్మాణ పనులు ఎట్టకేలకు ప్రారంభమయ్యాయి. రెండు దశాబ్దాల తర్వాత గత ఏప్రిల్ నెలలో ఎంపీ హరీష్, ఎంఎల్ఎ దేవ వరప్రసాద్ లు రూ.1.32లక్షలు ఎంపీ నిధులతో రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభించారు. సుమారుగా తొమ్మిది పేటలను కలుపుకుంటూ మూడున్నర కిలోమీటర్ల సాగే ఈ రోడ్డు సఖినేటిపల్లి గ్రామంలో చాలా కీలకమైన రహదారి. మే నెలలో నిర్మాణ పూర్తవుతుందని ఆశించిన గ్రామస్తులకు పనులు నత్తనడక నడవడంతో ఒకింత నిరాశ చెందారు. రోడ్డుపై మెటల్ పరిచి వదిలివేయడంతో కొద్దిరోజులు గా మార్గంలో వాహనాలు తిరిగేందుకు ఇబ్బందికరంగా మారింది. ఇటువంటి తరుణంలో రోడ్డు పనులు ప్రారంభించడంతో గ్రామస్తులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

సత్తిరేవు లాకుపేట రోడ్డు చేస్తున్న పనులు

బురదమయంగా రహదారులు

మడికి శివారు చిలకలపాడు నుంచి చొప్పెల్ల వెళ్లే పుంత రోడ్డు

ప్రజాశక్తి - ఆలమూరు

రూ. కోట్ల వ్యయంతో పనులు చేపడుతున్న గ్రామాల మధ్య ఉన్న పుంత రోడ్లు ఇప్పటికీ అభివృద్ధికి నోచుకోలేదు. చిరుజల్లుకే ఆ మార్గాలు చిత్తడిగా మారి పండిన పంటలను తరలించడంలో రైతులకు ఇబ్బందులు తప్పడ ంలేదు. గడిచిన ఏడాది కొత్తపేట నియోజకవర్గంలో ఎంజిఎన్ఆర్ఇజిఎస్ నిధులు రూ. 40 కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టారు. ఇందులో ఏ ఒక్క పుంత రోడ్డును పట్టించుకుని అభివృద్ధి చేసిన దాఖలాలు లేవు. రైతాంగం నుంచి పన్నులు, చెస్ రూపంలో అధికారులు రూ. కోట్లలో డబ్బులు వసూలు చేస్తున్నారే తప్ప వారి అభివృద్ధికి సరైన మార్గాలు నిర్మించి ఇవ్వలేకపోతున్నారు. రైతులు పండించిన పంట ఉత్పత్తులను తరలించేటప్పుడు, వివిధ సాగు పనులు చేపట్టేటప్పుడు సక్రమమైన మార్గాలు లేక నానా అవస్థలు పడుతున్నారు. ప్రభుత్వం యంత్రాంగం ఇకనైనా స్పందించి రైతుల రవాణాకు అత్యవసరమైన రహదారిలను వెంటనే అభివృద్ధి చేసి ఇవ్వాలని పలువురు కోరుతున్నారు. జిల్లాలో మొత్తం తొమ్మిది వ్యవసాయ మార్కెటింగ్ కమిటీలు నడుస్తున్నాయి. అందులో కొత్తపేట నియోజకవర్గంలో ఆలమూరు, రావులపాలెంలలో రైతాంగం సేవలో మొత్తంగా రెండు మాత్రమే వ్యవసాయ మార్కెటింగ్ కమిటీలు ఉన్నాయి. వీటి పరిధిలో నిధులు పుష్కలంగా ఉండి, వినియోగంలో లేక మూలుగుతున్నాయి. వీటిని తక్షణమే పుంత రోడ్ల అభివృద్ధికి మంజూరు చేసి రైతులకు సేవలందించడం ద్వారా వారి కష్టాలను తీర్చిన వారవుతారు.

ఆలమూరు మండల పరిధి 18 గ్రామాలలో గ్రామాల మధ్య ఎన్నో కొంత రోడ్డులో ఉన్నాయి. ఇందులో అతి ముఖ్యమైనవి మడికి శివారు చిలకలపాడు నుంచి చొప్పెల్ల వరకు సుమారు మూడు కిలోమీటర్ల మేర పుంత రోడ్డు ఉంది. అలాగే చొప్పెల్ల నందిగుంట నుంచి మొండి పుంతవరకు సుమారు కిలోమీటర్ మేర కాలువ గట్టు మార్గం ఉంది. ఈ రెండు రహదారులను ఎంఎల్ఎ బండారు సత్యానందరావు దష్టికి నాయకులు తీసుకుని వెళ్లారు. ఈ రెండు మార్గాల ద్వారా మడికి, చొప్పెల్ల రెవెన్యూ గ్రామాల పరిధిలో రైతులకు అత్యంత ఆవశ్యక మార్గాలుగా వినియోగంలో ఉన్నాయి. ఈ మార్గాలకు సుమారు దశాబ్ద కాలం క్రితం తాత్కాలిక గ్రావెల్ మార్గంగా నిర్మించారు. అనతి కాలంలోనే కురిసిన వర్షాలకు ఆ గ్రావెల్ కాస్త కొట్టుకుపోయి మట్టితో నిండి మార్గాలు చిత్తడిగా ఉన్నాయి. ఇలా అధ్వాన స్థితిలో చింతలూరు నుంచి జొన్నాడ, నవాబుపేట నుంచి జొన్నాడ, పెనికేరు నుంచి జొన్నాడ, మూలస్థానం నుంచి నవాబుపేట ఇలా మండలంలో ఎన్నో పుంత రోడ్లు ఉన్నాయి. ఇకనైనా ప్రజా ప్రతినిధులు, అధికారులు స్పందించి సంబంధిత మార్గాలను పరిశీలించి రైతులకు సక్రమమైన మార్గాలను నిర్మించాలని రైతాంగం ముక్తకంఠంగా కోరుతుంది. అధునాతన వ్యవస్థలో ఆధునికీకరణకు నోచుకోకుండా పుంత రోడ్లు వెలవెల బోతున్నాయి. ప్రభుత్వాలు మారుతున్నా ఏ ఒక్కరూ పటిష్టమైన మార్గాలను నిర్మించాలని ఆలోచన చేయకపోవడం రైతుల పట్ల వారికి ఉన్న నిబద్ధత అర్థమవుతుంది. ఇకనైనా అధికార యంత్రాంగం ప్రత్యేక దష్టి సారించాలని పుంత రోడ్లు అభివృద్ధి చేసి రైతాంగానికి అందజేయాలని పలువురు కోరుతున్నారు..

చెరువును తలపిస్తున్న ఉప్పలగుప్తం-పేరాయి చెరువు ప్రధాన రహదారి

ఉప్పలగుప్తం: అడపాదడపా కురుస్తున్న కొద్దిపాటి వర్షానికే మండలంలోని పలు ప్రధాన రహదారులతో పాటు గ్రామాల్లోని రహదారులు అధ్వానంగా మారాయి. దీంతో వాహన చోదకులు ప్రయాణికులు ప్రజలు అవస్థలు పడుతున్నారు. సన్నవిల్లి-ఉప్పూడి, ఉప్పలగుప్తం-పేరాయి చెరువు, ఉప్పలగుప్తం- పెదగాడవిల్లి ప్రధాన రహదారులు వర్షాలకు ఛిద్రమై అక్కడక్కడా చెరువులను తలపిస్తున్నాయి.ఈ రహదారులపై ప్రయాణం చేయాలంటేనే ఆందోళన చెందుతున్నారు. రహదారులు ప్రమాద భరితంగా మారాయని ప్రయాణీకులు ఆరోపిస్తున్నారు. గత ప్రభుత్వంలో రహదారులను పట్టించుకోలేదని ప్రస్తుత కూటమి ప్రభుత్వ పాలకులైనా రహదారుల అభివద్ధికి తక్షణ చర్యలు తీసుకోవాలని లేకుంటే వర్షాకాలంలో భారీ వర్షాలకు రహదారులపై ప్రయాణించేందుకు వీలు లేకుండా పోతుందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

నేరాలు ఘోరాలు

పాముకాటుతో వివాహిత మృతి

ప్రజాశక్తి - ముమ్మిడివరం

పాము కాటుకు గురై వివాహిత మతి చెందిన ఘటన చోటు చేసుకుంది. దీనికి సంబంధించి స్థానికుల సమాచారం మేరకు నగర పంచాయతీ పరిధిలోని రాజుపాలెం గ్రామానికి చెందిన యనమదల ప్రవళ్లిక (27) గురువారం ఉదయం ఇంటి నుండి గ్రామ ప్రధాన రహదారిపై వాకింగ్‌కు వెళ్లింది. ఆ సమయంలో రోడ్డుపై పాము కాటుకు గురైంది. స్థానికులు గుర్తించి హుటాహుటిన స్థానిక కమ్యూనిటీ ఆసుపత్రికి తరలించగా పరీక్షించిన వైద్యులు అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు ధ్రువీకరించారు. మృతురాలికి భర్త శివ, కుమారుడు, కుమార్తె ఉన్నారు. దీనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ జ్వాలా సాగర్ తెలిపారు.

మున్సిపాలిటీలో నగదు స్వాహా క్లర్క్ సునీత, భర్త విశ్వనాథ్ అరెస్టు

ప్రజాశక్తి-తుని

తుని మున్సిపాలిటీలో క్లర్క్ మంగ సునీత సుమారు రూ.26 లక్షల నిధులు స్వాహా చేసినట్టు మున్సిపాలిటీ కమిషనర్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్టు పట్టణ సిఐ ఎం.గీతా రామకృష్ణ తెలిపారు. సిఐ తెలిపిన వివరాల ప్రకారం 2024 డిసెంబర్ నుంచి 10.6.2025 వరకు వివిధ పన్నుల రూపంలో మున్సిపాలిటీకి వచ్చిన ఆదాయాన్ని తన సొంత ఖర్చులకు వాడుకోవడం తోపాటు తన భర్త విశ్వనాథ్ రియల్ ఎస్టేట్ వ్యాపారానికి నిధులు మళ్లించినట్లు విచారణలో తేలిందన్నారు. సునీత ఆమె భర్త విశ్వనాథ్‌ను అరెస్టు చేసినట్టు తెలిపారు. నిధుల స్వాహాలో సహచర ఉద్యోగులు ప్రమేయంపై విచారణ చేస్తున్నామని తెలిపారు.

పురుగు మందు తాగిన వృద్ధ దంపతుల మృతి

ప్రజాశక్తి - జగ్గంపేట

పురుగుల మందు తాగిన వృద్ధ దంపతులు చికిత్స పొందుతూ గురువారం మృతి చెందారు. గత మంగళవారం మండలంలోని సీతానగరం వద్ద తొండంగి మండలం ఎవి.నగరం గ్రామానికి చెందిన వృద్ధ దంపతులు పురుగు మందు తాగారు. వారిని స్థానికులు గమనించి పోలీసులకు సమాచారం ఇవ్వడంతో ఆసుపత్రికి తరలించారు. జిజిహెచ్‌లో చికిత్స పొందుతూ బుధవారం రాత్రి వృద్ధురాలు మంగతాయారు (70) మృతి చెందగా, గురువారం వృద్ధుడు సత్యనారాయణ (77) మృతి చెందినట్లు ఎస్ఐ రఘునాథరావు తెలిపారు.

వ్యభిచార నిర్వాహకుల బైండోవర్

ప్రజాశక్తి - జగ్గంపేట, తాళ్లరేవు

ముగ్గురు వ్యభిచార నిర్వాహకులపై బైండోవర్ కేసు నమోదు చేసినట్టు సిఐ వైఆర్‌కె శ్రీనివాస్ తెలిపారు. హైవే పక్కన ఉన్న వ్యభిచార కేంద్రాలను సిఐ శ్రీనివాస్ ఆధ్వర్యంలో పోలీసులు పరిశీలించారు. టీ ట్రైమ్ పేరుతో కొన్ని దుకాణాల్లో వ్యభిచారాలు జరుగుతుండటంతో వారిని స్టేషన్‌కు తీసుకువచ్చి కౌన్సిలింగ్ ఇచ్చారు.

తాళ్లరేవు జాతీయ రహదారి లచ్చిపాలెం సమీపంలో హిజ్రాల స్థావరాలపై పోలీసులు దాడులు నిర్వహించారు. ఇద్దరు హిజ్రాలను అదుపులోకి తీసుకుని వారిపై కేసు నమోదు చేసి బైండ్ ఓవర్ చేసినట్లు కోరంగి ఎస్ఐ సత్యనారాయణ తెలిపారు. ప్రజలకు ఇబ్బంది కలిగించే చర్యలుకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

తప్పిపోయిన బాలికల అప్పగింత

ప్రజాశక్తి - జగ్గంపేట

తప్పిపోయిన ఇద్దరు బాలికలను పోలీసులు గురువారం బంధువులకు అప్పగించారు. ఎస్ఐ రఘునాథరావు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. 15 రోజుల క్రితం మండలంలోని మల్లిసాల గ్రామానికి చెందిన బాలిక తప్పిపోవడంతో కేసు నమోదు చేసినట్టు తెలిపారు. ఆమెను భీమవరంలో గుర్తించి తీసుకొచ్చి ఆమె తల్లికి అప్పగించామన్నారు. జగ్గంపేటకు చెందిన ఒక బాలిక మూడు రోజుల నుంచి కనిపించకపోవడంతో ప్రత్యేక బందాలతో వెతికి తీసుకువచ్చి ఆమె బంధువులకు అప్పగించినట్టు తెలిపారు.

గుర్తు తెలియని మృతదేహాల స్వాధీనం

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం

రాజమహేంద్రవరం నగరంలోని మార్కండేయ ఘాట్ వద్ద గుర్తు తెలియని రెండు మృతదేహాలను స్థానికులు గురువారం గుర్తించారు. వెంటనే పోలీసులకు సమాచారం అందించారు. వెంటనే ఒకటో పట్టణ పోలీసులు ఘటనా ప్రాంతానికి వెళ్లి పరిశీలించారు. మృతదేహాలను వెలికి తీయించారు. ఒక వృద్ధుడు, వృద్ధురాలి మృతదేహాలను జిజిహెచ్ మార్చురీకి తరలించారు. వీరి వివరాలు తెలియరాలేదన్నారు. ఎవరికైనా వివరాలు తెలిస్తే 9440796574 నెంబర్‌కు సమాచారం ఇవ్వాలని పోలీసులు తెలిపారు.

వ్యవసాయ సేవలను కోసం డిజిటల్ ప్లాట్‌ఫామ్

ప్రజాశక్తి - అమలాపురం

అగ్రి స్టాక్ డిజిటల్ ప్లాట్ఫారం ద్వారా రైతుల గుర్తింపు భూమి రికార్డులు, పంట డేటా స్కీమ్ ప్రయోజనాలను సమగ్ర పరిచే సాంకేతికత డిజిటల్ వ్యవస్థని ఆధార్ కార్డు మాదిరిగా రైతుల పూర్తి వివరాలతో 11 అంకెల డిజి టల్ నెంబర్ ను కేటాయి స్తారని కలెక్టర్ ఆర్.మహేష్ కుమార్ వెల్లడిం చారు గురువారం జిల్లా వ్యాప్తంగా వ్యవసాయ అనుబంధ శాఖలైన వ్యవసాయ, ఉద్యాన, పశుసంవర్ధనం, మత్స్య శాఖ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి అగ్రి స్టాక్, డిజిటల్ ప్లాట్ఫారం విధి విధానాలపై అవగాహన కల్పించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని సేవలను ఒక త్రాటిపైకి తెచ్చి కేంద్ర, రాష్ట్ర, ప్రభుత్వ పథకాలు డేటా ఆధారిత సాధనాలను ఉపయోగించి వ్యక్తిగతీకరించిన వ్యవసాయ సేవలను అందించడం ఈ డిజిటల్ ప్లాట్ఫారం ప్రధానలక్ష్యమన్నారు. ఈ డిజిటల్ ప్లాట్ఫారం ద్వారా భూసార పరీక్షలు ఆధారంగా వాడాల్సిన సూక్ష్మ పోష కాలు ఎరువులు, క్రిమిసంహారక మందులు పంటల దిగుబడి అంశాలను డిజిటల్ సింగిల్ విధాన ప్లాట్ఫా రం ద్వారా సులభతరంగా తెలుసుకొని అనుకరించే వెసులుబాటు కలుగుతుందన్నారు. జిల్లా వ్యవసాయ అధికారి బోసు బాబు, ఉద్యాన, మత్స్య, పశు సంవర్ధక శాఖల అధికారులు పాల్గొన్నారు.

ఆర్థిక సాయం అందజేస్తున్న శివకుమార్, యువనేస్తం సభ్యులు

గల్ఫ్ యువనేస్తం సేవలు అభినందనీయం

ప్రజాశక్తి - రాజోలు

గల్ఫ్ యువనేస్తం సేవాసమితి సేవలు అభినందనీయమని రాష్ట్ర మాజీ నెడ్ క్యాప్ డైరెక్టర్ పాటి శివకుమార్ అన్నారు. ఇటీవల రాజోలు మండలం పొదలాడ గ్రామానికి చెందిన మొల్లేటి నాగరాజు బతుకుతెరువు కోసం గల్ఫ్ దేశం వెళ్లి గుండెపోటుతో మృతి చెందారు. పేద కుటుంబం కావడంతో గల్ఫ్ యువనేస్తం సేవాసమితి సభ్యులు సమకూర్చిన రూ. 20 వేల సాయం మాజీ నెడ్ క్యాప్ డైరెక్టర్ పాటి శివకుమార్ చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా శివకుమార్ మాట్లాడుతూ ఆపదలో ఆసరాగా గల్ఫ్ యువనేస్తం చేస్తున్న సేవకు అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కడలి సత్యనారాయణ, మాజీ మార్కెట్ కమిటీ ఛైర్మన్ కాండ్రేగుల సత్యనారాయణమూర్తి, మాజీ ఎంపిటిసి సభ్యుడు కంబాల చంద్రావు యువనేస్తం గ్రూప్ సభ్యులు పాల్గొన్నారు.

రైల్వే లైన్ జాయింట్ సర్వే పూర్తి చేయాలి

ప్రజాశక్తి - అమలాపురం

కోటిపల్లిబి నరసాపురం రైల్వే లైన్ జాయింట్ సర్వే ప్రక్రియను ఇటీవల కోర్టు వెలువరించిన తీర్పుకు అణుగుణంగా త్వరితగతిన పూర్తిచేయాలని కలెక్టర్ ఆర్.మహేష్‌కుమార్ రెవెన్యూ రైల్వే అధికారులను ఆదేశించారు. గురువారం స్థానిక కలెక్టరేట్ నందు రైల్వే రెవెన్యూ అధికారులతో సమావేశం నిర్వహించి జాయింట్ సర్వే పురోగతి, భూ సేకరణ ప్రక్రియలో అడ్డం కులు పరిష్కార స్థితిగతులు నష్టపరిహారాల చెల్లింపు ఇత్యాది అంశాలపై సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైల్వే పాత, కొత్త అలైన్మెంట్‌లు ప్రకారం సర్వే ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయాలని ఆదేశించారు. పలుచోట్ల భూ సేకరణలో ఉన్న ఇబ్బందులను అధిగమించి భూ సేకరణను పూర్తి చేయాలన్నారు. మార్కెట్ విలువల ప్రకారం భూ నష్టపరిహారాలు చెల్లింపు, అలైన్మెంట్లో బహు స్వల్పంగా ఉన్న నిర్మాణాలకు నష్ట పరిహారాలు, చెట్లకు నష్ట పరిహారాలను లెక్కించి అందించే ఏర్పాట్లు వేగవంతం చేయాలన్నారు. కార్యక్రమంలో జెసి టి.నిషాంతి, ఆర్‌డిఒలు కె.మాధవి, పి. శ్రీకర్, రైల్వే శాఖ గుంటూరు ఉప ముఖ్య ఇంజనీర్ శ్రీధర్, జూనియర్ ఇంజినీర్ పి రాహుల్, తదితరులు పాల్గొన్నారు.

అగ్రికల్చరల్ బిఎస్‌సి విభాగంలో అయిదు స్వర్ణాలు

ప్రజాశక్తి - అమలాపురం రూరల్

నల్లమిల్లి గ్రామానికి చెందిన మోర్తా జ్వాల ఆచార్య ఎన్‌జిరంగా 2023 బ్యాచ్ కి సంబంధించి అగ్రికల్చరల్ బిఎస్‌సి ఆనర్ విభాగంలో యూనివర్సిటీ ప్రథమ స్థానంలో నిలిచినందుకు ఐదు స్వర్ణ పతకాలు,ప్రశంసా పత్రాన్ని అందుకున్నట్లు గురువారం ఆమె ఒక ప్రకటనలో తెలిపారు. ఇటీవల జరిగిన ఎన్జీరంగా యూనివర్సిటీ స్నాతకోత్సవం సందర్భంగా ఆంధ్ర రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్ ముఖ్య అతిథులుగా విచ్చేసిన ఈ కార్యక్రమంలో ఆయన చేతుల మీదుగా, ఆచార్య ఎన్.జి.రంగా యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ వి.శారద జయలక్ష్మి, రిటైర్డ్ ఐఎఎస్ అధికారి ఎవి.వేణు ప్రసాద్, రిటైర్డ్ ఐఎఎస్ అధికారి ఎం హరి జోహార్ లాల్ చేతుల మీదుగా 5 స్వర్ణ పతకాలు, ప్రశంసా పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా గవర్నర్ మాట్లాడుతూ విద్యార్థులు వ్యవసాయ రంగంలో నూతన ఉత్పత్తి విధానం లో వివిధ క్షేత్ర పరిశీలన ద్వారా మెరుగైన పద్ధతులు అన్వేషించుట ద్వారా భారత దేశ వ్యవసాయ రంగానికి అభివృద్ధి చెందుతుందని తెలియజేశారు. అవార్డు గ్రహీత, ఆమె తల్లిదండ్రులైన మోర్త శ్రీనివాసరావు, తల్లి మోర్తా అరుణ కుమారిలను మంత్రి వాసంశెట్టి సుభాష్, పార్లమెంటు సభ్యులు గంటి హరీష్, అమలాపురం ఎంఎల్ఎ అయితా బత్తుల ఆనందరావు, ముమ్మిడివరం ఎంఎల్ఎ దాట్ల బుచ్చిరాజు, ఎంఎల్‌సిలు కుడుపూడి సూర్యనారాయణ రావు, బొమ్మి ఇశ్రాయిల్, మాజీ ఎంఎల్‌సి ఐ.వెంకటేశ్వరరావు, జిల్లా విద్యాశాఖ అధికారి ఎస్‌కె.సలీం భాష, ఉప విద్యాశాఖ అధికారి గుబ్బల సూర్య ప్రకాశం,మండల విద్యాశాఖ అధికారి ఎస్ దుర్గాదేవి తదితరులు అభినందించారు.

నేడు పలు గ్రామాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం

ప్రజాశక్తి - యంత్రాంగం

విద్యుత్ మరమ్మతులు కారణంగా నేడు శుక్రవారం జిల్లాని పలు మండలాల్లోని గ్రామాల్లో సరఫరాకు అంతరాయం కలుగుతుందని విద్యుత్ శాఖ అధికారులు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.

కాట్రేనికోన: నేడు శుక్రవారం విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందని విద్యుత్ శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ కె.రాంబాబు పేర్కొన్నారు. శుక్రవారం ఉదయం 8 నుండి సాయంత్రం ఐదు గంటల వరకు విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందన్నారు. పల్లంకూరు గ్రామంలో క్రొత్తగా నిర్మిస్తున్న సబ్ స్టేషన్ పనులు నిమిత్తం బలుసు తిప్ప, కందికుప్ప, కుండలేశ్వరం, నడవపల్లి, గెద్దనాపల్లి ముల్లేటి మొగ్గ, దొంతుకూరు, కొప్పిగుంట గ్రామాలకు ఈ అంతరాయం కలుగుతుందన్నారు. **కపిలేశ్వరపురం:** అంగర 33/11 కెవి సబ్ స్టేషన్ పరిధిలో 11 కెవి కపిలేశ్వరపురం, అంగర, వల్లూరు, కాలేరుకు సంబంధించి ఎజియల్ ఫీడర్ పై లైన్లు మరమ్మతులు, చెట్లు కొమ్మలు తొలగించుట, కొత్త బ్రేకర్స్ ఏర్పాటు చేయడం పనుల నిమిత్తం శుక్రవారం విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందని ఎలక్ట్రికల్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ కె.రత్నాలరావు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. సబ్ స్టేషన్ పరిధిలోని అంగర, పడమరఖండ్రిక, కపిలేశ్వరపురం, వెదురుమూడి, టేకి, మాచరమట్టలు, శ్రీరామపురం, వల్లూరు, అచ్యుతాపురం, కాలేరు, సుభద్రాపురం, నల్లూరు, వడ్లమూరు, నిడసనమెట్ట, గ్రామాల్లో ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు వరకు విద్యుత్ సరఫరా నిలుపుదల చేయడం చేస్తామని ఆయన తెలిపారు.

ఉచ్చిలిలో పాల్గొన్న ఎంఎల్ఎ బండారు సత్యానందరావు

పలుచోట్ల 'సుపరిపాలనలో తొలి అడుగు'

ప్రజాశక్తి - యంత్రాంగం

టిడిపి ఆధ్వర్యంలో గురువారం సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజాప్రతినిధులు పాల్గొని కూటమి ప్రభుత్వం అమలుచేస్తున్న పథకాలను ప్రజలకు వివరించారు.

ఆత్రేయపురం: వైసిపి హయాంలో కుదేలైన రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను కూటమి ఏడాది పాలనలోనే చక్కదిద్ది ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని అమలు చేస్తున్నామని కొత్తపేట ఎంఎల్ఎ బండారు సత్యానందరావు అన్నారు. గురువారం మండలంలోని ఉచ్చిలి గ్రామంలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. వర్షాన్ని సైతం లెక్కచేయకుండా ఎంఎల్ఎ బండారు గ్రామంలో ఇంటింటికి వెళ్లి ప్రభుత్వం నుంచి ప్రజలకు అందుతున్న సంక్షేమ పథకాలను, రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. ఏడాదికి మూడు ఉచిత గ్యాస్ సిలిండర్ లతో పాటు తల్లికి వందనం, త్వరలోనే అన్నదాత సుఖీభవ, మహిళలకు ఉచిత బస్సు వంటి ప్రతి హామీని అమలు చేస్తున్నామని తెలిపారు. ఈ సందర్భంగా పలువురు లబ్ధిదారులు ఎంఎల్ఎ బండారు వద్ద కూటమి ప్రభుత్వ పాలనపై సంతృప్తి వ్యక్తం చేశారు. **మండపేట:** మండపేట 1వ వార్డులో సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో రాష్ట్ర అంచనాల కమిటీ ఛైర్మన్, ఎంఎల్ఎ వేగుళ్ల జోగేశ్వరరావు పాల్గొన్నార. ఈ కార్యక్రమంలో ఆయనతో పాటు మాజీ మున్సిపల్ చైర్మన్ చుండ్రు శ్రీవర ప్రకాష్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ నల్లమిల్లి వీర్రెడ్డి, పట్టణ టిడిపి అధ్యక్షులు మచ్చా నాగు తదితరులతో కలిసి ఇంటింటికి తిరిగి ప్రజా సమస్యలు తెలుసుకున్నారు.

సమస్యల పరిష్కారానికి కృషి చేయాలి

ప్రజాశక్తి-పెద్దాపురం

ప్రతి గ్రామంలో విఆర్ఒలు సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని తహశీల్దారు సిహెచ్.వెంకటలక్ష్మి అన్నారు. గురువారం స్థానిక తహశీల్దారు కార్యాలయంలో విఆర్ఒలతో నిర్వహించిన మండల స్థాయి సమీక్షా సమావేశంలో ఆమె మాట్లాడారు. వాటర్ టాక్స్ పూర్తిస్థాయిలో వసూలు చేయాలన్నారు. ఇళ్ల స్థలాల దరఖాస్తులను వేగవంతంగా పరిశీలించాలన్నారు.

కేక్ కట్ చేస్తున్న రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ డైరెక్టర్ రామం

ఘనంగా రాకేష్ పుట్టినరోజు

ప్రజాశక్తి - ఉప్పలగుప్తం

భీమనపల్లిలో గురువారం రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్ డ్యూండి రాకేష్ పుట్టినరోజు వేడుకలను ఘనంగా నిర్వహించారు. రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ డైరెక్టర్ కంకటాల రామం ఆధ్వర్యంలో పుట్టినరోజు కేక్ కట్ చేసి మిఠాయిలు పంచిపెట్టారు. చైర్మన్ రాకేష్ ఆధ్వర్యంలో రాష్ట్రంలోని ఆర్య వైశ్యులకు ప్రయోజనం చేకూరుతుందన్నారు. కార్యక్రమంలో కూటమి నాయకులు కోలపల్లి గోపి,యాళ్ల సత్తిబాబు, శీలం భాస్కరరావు, పొన్నపల్లి శర్మ,మంచెం బుజ్జి, గుత్తుల వెంకటరమణ, ఆర్యవైశ్య నాయకులు వరదా రమేష్,కంకటాల హనుమంతు, వరదా రాము తదితరులు పాల్గొన్నారు.

ఎంఆర్ కళాశాల హాస్టల్ పరిశీలన

ప్రజాశక్తి - పెద్దాపురం

పెద్దాపురం సుధా కాలనీలో ఉన్న బిసి కళాశాల బాలికల హాస్టల్ మార్పు కోసం గురువారం ఆర్‌డిఒ శ్రీరమణి ఆధ్వర్యంలో అధికారులు స్థానిక మహారాణి కళాశాల హాస్టల్‌ను పరిశీలించారు. ఇటీవల సుధా కాలనీలోని బాలికల హాస్టల్‌లో విద్యార్థులు అనేక సమస్యలతో అవస్థలు పడుతున్నట్టు అధికారులు గుర్తించినందున జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఈ హాస్టల్‌ను మరోచోటుకు మార్చేందుకు పరిశీలించారు. బాలికలకు సదుపాయాల కల్పనకు హాస్టల్ అనుకూలతను పరిశీలించారు. ఈ హాస్టల్ మార్పుతో పాటు హాస్టల్‌కు అవసరమైన సదుపాయాలు, ఏర్పాట్లపై వారు చర్చించారు. ఈ మేరకు జిల్లా కలెక్టర్‌కు నివేదిస్తామని ఆర్‌డిఒ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఒ డి.శ్రీలలిత, మున్సిపల్ మాజీ చైర్మన్ రాజా సూరిబాబు రాజు, ఎంఆర్.కళాశాల కరస్పాండెంట్ జాస్తి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

26న వైసిపి మండల స్థాయి సమావేశం

ప్రజాశక్తి - ఆలమూరు

వైసిపి మండల స్థాయి సమావేశం ఈ నెల 26న నిర్వహించనున్నారరని, ఈ సమావేశాన్ని విజయవంతం చేయాలని మండల కన్వీనర్ తమ్మన శ్రీనివాసు పిలుపునిచ్చారు. స్థానిక శ్రీ వినాయక కన్వెన్షన్ హాలులో గ్రామ కమిటీ అధ్యక్షుడు రావాడ సత్తిబాబు అధ్యక్షతన నిర్వహించిన సమావేశానికి ఎంపిపి తోరాటి లక్ష్మణరావు, జడ్‌పిటిసి సభ్యురాలు తోరాటి సీతామహాలకి ముఖ్య అతిథులుగా పాల్గొని ప్రసంగించారు. సమావేశానికి అన్ని గ్రామాల నుంచి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో తరలి రావాలని పిలుపునిచ్చారు. ఈసందర్భంగా గ్రామ కమిటీ అధ్యక్షులను ఎన్నుకోవడంతో పాటు రాష్ట్ర, జిల్లా స్థాయిలో పార్టీ పదవులు పొందిన నాయకులను ఘనంగా సత్కరించనున్నట్లు మండల కన్వీనర్ తమ్మన తెలిపారు. సమావేశానికి వైసిపి జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎంఎల్ఎ జగ్గిరెడ్డి, జిల్లా పరిశీలకులు జక్కంపూడి విజయ లక్ష్మి హాజరవుతారన్నారు. వైసిపి నాయకులు యనమదల నాగేశ్వరరావు, నామాల శ్రీనివాసు, నాండ్ర నాగమోహన్‌రెడ్డి, నాతి కుమార్‌రాజా, గుణ్ణం రాంబాబు, కోలా నాని, నాయుడు ప్రసాద్, చామకూరి శ్రీనివాసు, తదితరులు పాల్గొన్నారు.

మండపేటలో ఆర్పీలకు ట్యాబ్ లు అందజేసిన ఎంఎల్ఎ వేగుళ్ల జోగేశ్వరరావు

మెప్మా ఆర్‌పిలకు ట్యాబ్‌ల పంపిణీ

ప్రజాశక్తి - మండపేట

ప్రతి ఒక్కరు తమ నైపుణ్యతను పెంచుకొని చురుకుగా పనిచేయాలని రాష్ట్ర అంచనాల కమిటీ ఛైర్మన్, ఎంఎల్ఎ వేగుళ్ల జోగేశ్వరరావు అన్నారు. గురువారం మండపేట పురపాలక సంఘం పరిధిలో మెప్మా విభాగంలో పనిచేస్తున్న ఆర్‌పిలకు ట్యాబుల పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంఎల్ఎ వేగుళ్ల మాట్లాడుతూ మెప్మా ఆర్‌పిలకు ఆన్లైన్ పని సులభతరం చేయడానికి ప్రభుత్వం ట్యాబ్ లను పంపిణీ చేయాలని నిర్ణయించారన్నారు. దీనిలో భాగంగానే మండపేట పురపాలక సంఘం కార్యాలయంలో గురువారం వీటిని పంపిణీ చేశామన్నారు. కార్యక్రమంలో మునిసిపల్ ఛైర్మన్ పతివాడ నూక దుర్గారాణి, మాజీ మున్సిపల్ ఛైర్మన్ చుండ్రు శ్రీ వర ప్రకాష్, మునిసిపల్ కమిషనర్ టివి.రంగారావు తదితరులు పాల్గొన్నారు.

చట్టాలపై విద్యార్థినులకు అవగాహన

ప్రజాశక్తి-పిఠాపురం

పట్టణంలోని స్థానిక అంబేద్కర్ గురుకుల పాఠశాలలో సిఐ శ్రీనివాస్ తన సిబ్బందితో యాంటీ డ్రగ్స్, సైబర్ క్రైమ్, క్రైమ్ ఎగైనెస్ట్ ఉమెన్, పోక్సో యాక్ట్, యాంటీ ర్యాగింగ్ అంశాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ విద్యాలయాలలో ఎవరూ ర్యాగింగ్‌కు పాల్పడకూడదన్నారు. వివిధ ప్రమాదాల బారిన పడకుండా పలు జాగ్రత్తలు సూచనలు ఇచ్చారు. పలు చట్టాలను వివరించారు. విద్యార్థులందరూ తమ చదువుల్లో ఉన్నతంగా రానిస్తూ భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అధిరోహించాలన్నారు. ఎస్ఐ మణికుమార్, సిబ్బంది గురుకుల పాఠశాల అధ్యాపకులు పాల్గొన్నారు.

పాసుపోర్టు పడిపోయినది

డా॥ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా, ఆత్రేయపురం మండలం, అంకంపాలెం గ్రామానికి చెందిన పల్లేటి ప్రసన్న కుమారి, తండ్రి: సుబ్బారావు అను నేను ది. 04-02-2025 సం॥రం తేదీన నా పాసుపోర్టును నెం. **M 5646026** తీసుకుని రావులపాలెం ఆటోలో వెళ్లి జిరాక్సు తీయించుకుని తిరిగి ఇంటికి వస్తున్న సమయంలో నా పాసుపోర్ట్ ఒరిజినల్ మార్గం మధ్యలో పడిపోయినది. నా పాసుపోర్టు కొరకు చుట్టుప్రక్కల అంతా వెతికిన దొరకలేదు. దొరికిన యెడల కింది అడ్రస్కు ఇవ్వగలరు.

చిరునామా:
పల్లేటి ప్రసన్న కుమారి
తండ్రి: సుబ్బారావు, అంకంపాలెం గ్రామం
ఆత్రేయపురం మండలం
సెల్: 83282 46076

ప్రకటన

మహారాజశ్రీ అమలాపురం సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్) వారి కోర్టులో
I.A. No. 692/2025
O.S. No. 126/2014

మధ్య:
1. లంక కొండమ్మ (died)
2. వరిగేటి కృపావతి
3. లంక వెంకటేశ్వరరావు -వాది

మరియు

కొమానపల్లి సత్యనారాయణ, S/o, లేటు సత్తియ్య, వయస్సు 40 సం॥లు, వేటలపాలెం, కాట్రేనికోన మండలం, డా॥ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా. *-9వ ప్రతివాది*

ఈ దావాలోని షెడ్యూలు ఆస్తి భాగ పంపిణీ కొరకు నా తల్లిగారు లంక కొండమ్మ పై కోర్టులో దావా దాఖలు చేసినది. నా తల్లి మరణానంతరం 2వ వాదిగా ఈ దావాలో చేరి నాటినుండి 9వ ప్రతివాదికి సమన్లు అందించు నిమిత్తం అనేకసార్లు ప్రయత్నములు జరిగినను కోర్టు వారు పంపిన సమన్లు 9వ ప్రతివాది తీసుకోకుండా కాలయాపన చేయుట వలన 9వ ప్రతివాది ఆక్షేపణ నిమిత్తం **ది. 29-7-2025వ తేదీకి వాయిదా వేసినారు.** గాన, ఆక్షేపణలున్న ఎడల పై వాయిదా రోజు పై కోర్టులో **ఉదయం 10.30 గం॥లకు** స్వయముగా గాని, అడ్వకేటు వారి ద్వారా గాని హాజరు కావలెను. అలా హాజరు కాని ఎడల వాయిదా రోజు కోర్టు వారు ఎక్సుపార్టీగా తీర్మానించెదరని తెలియజేయడమైనది.

సంసాని శ్రీనివాసరావు
వాది తరుపు అడ్వకేటు
అమలాపురం
అమలాపురం
ది.23-7-2025
సెల్:8121316117

PASSPORT MISSING

I, Ainaparthi Vikram, S/o. Chinnayya, Hindu, Male, Aged 37 Yrs, R/o. D.No. 2-124, Kothapalli Agraharam, Peravali Mandal, East Godavari District , A.P., I lost my **Passport No.N1721951** on **15-07-2025** While I was traveling from my home to Peravali Centre while taking Xerox copies, If anyone found please inform to above address.

దస్తావేజు పోయినది

కాకినాడ జిల్లా, కాకినాడ రూరల్ మండలం, వాకలపూడి గ్రామం, వైద్యనగర్-3, రోడ్ నెం.1, డో.నెం.5-27/ఎ కాపురస్తులు మలిరెడ్డి వెంకటేశ్వరరావు గారి భార్య **మలిరెడ్డి గంగాభవాని** గారు యావన్మందికి తెలియజేయునది ఏమనగా,

నా యొక్క ఆస్తి తాలూకు ది.31-03-2001 తేదీన నా తండ్రి చోడిశెట్టి జోగారావు గారు వ్రాసి యిచ్చిన దానపట్టా దస్తావేజు నెం.**893/2001** (SRO సామర్లకోట)ను జిరాక్స్ నిమిత్తం ది.02-07-2025వ తేదీన మా ఇంటి నుండి సర్పవరం సెంటర్‌లో గల జిరాక్స్ షాపునకు నా యొక్క ఒరిజినల్ దస్తావేజును తీసుకొని వెళ్ళుచుండగా మార్గమధ్యలో పడిపోయినవి. ఎంత వెతికినను దొరకలేదు. కావున పైన తెల్పిన ఒరిజినల్ దస్తావేజు ఎవరికైనను దొరికిన యెడల ఈ క్రింది అడ్రసునకు గాని తెలియజేయగలరు.

మలిరెడ్డి గంగాభవాని
W/o. వెంకటేశ్వరరావు, డో.నెం.5-27/ఎ, రోడ్ నెం.1 వైద్యనగర్-3, వాకలపూడి గ్రామం, కాకినాడ రూరల్ మండలం, కాకినాడ జిల్లా, సెల్: 9849320969

మహారాజశ్రీ 6వ అదనపు జిల్లా జడ్జి, కాకినాడ వారి కోర్టులో
ARB E.P. 17 of 2024 in ARBITRATION CASE No.364 of 2011
Between:
M/s. శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్
(పూర్వం శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్) కాకినాడ బ్రాంచ్ తరపున రికవరీ ఇన్-ఛార్జ్ మరియు కమ్ స్పెషల్ పవర్ ఆఫ్ అటార్నీ హోల్డర్ కొండా రాజేష్, తండ్రి: మైకెల్, వయస్సు: 38 సం॥లు, కాకినాడ, కాకినాడ జె.సి.జె.సి. లిమిట్స్ ...డి. హెచ్. ఆర్

మరియు

1. **మందపాటి సూర్యనారాయణ రాజు,** తండ్రి: అచ్యుత రామరాజు, వయస్సు: 42 సం॥రం॥లు, వ్యాపారం, డోర్ నెం.9-58/3, ఇంద్రపాలెం, కాకినాడ రూరల్, కాకినాడ జిల్లా-533 001, కాకినాడ జె.సి.జె.సి. లిమిట్స్
2. **కోసూరి రాణి,** భర్త: శ్రీను, వయస్సు: 38 సం॥రం॥లు, వ్యాపారం, డోర్.నెం.30-6-5/A, సూర్యనారాయణపురం, కాకినాడ, కాకినాడ జిల్లా-533001 కాకినాడ జె.సి.జె.సి. లిమిట్స్ **...జె.డి.ఆర్స్**

పై నెంబరు గల ఆర్బిట్రేషన్ అవార్డ్ తాలూకు సొమ్మును వసూలు ఇప్పించవలసిందిగా కోరుతూ డి.హెచ్.ఆర్. దాఖలు చేసిన ఇ.పి.లో 1వ జె.డి.ఆర్/ ప్రతివాదికి మహారాజశ్రీ, పైన తెలిపిన కోర్టు వారు పలుమార్లు 0.21 Rule 22 C.P.C ప్రకారం నోటీసులు పంపినప్పటికి సదరు 1వ జె.డి.ఆర్. తీసుకొనకుండా కాలయాపన చేయుచున్నారు. పై నెంబరు ఇ.పి. ది. **29-07-2025** తేదీన వాయిదా అయి ఉన్నది. కావున మీరు పై తేదీన పైన తెలిపిన కోర్టులో ఉదయం 10.30 ని॥లకు హాజరై ఆక్షేపణలు తెలియపరచుకొనవలెను. లేని ఎడల పై ఇ.పి. తమ పరోక్షమున తీర్మానము చేయబడునని ఇందుమూలముగా తెలియజేయడమైనది.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
పుట్రేవ్ అజేయ్‌కుమార్, కడలి దుర్గార్జున్, అడ్వకేట్స్,
కాకినాడ
ది.15-07-2025
మహమ్మద్ అలీ వీధి, గాంధీనగర్, కాకినాడ. సెల్: 94944 85234

NOTICE

In the Court of the Senior Civil Judge, Ramachandrapuram
E.A. No. 575/2024 &
E.A. No. 574/2024
in E.P. No 44/2002
in O.S. No. 9/1991

Between:
Chinta Surreddy (died) and another ***...Dhrs***
AND
Palla Venkateswarlu (died) and Others ***...JDrs***

To:
5: Kokkirimetla Bharathi, D/o. late Palla Venkateswarlu, W/o. Sathi Raju @ Chanti, age 32 yrs, Business, Kammavari Savaram, Ramachandrapuram, Ramachandrapuram JCJC limits.

Please take notice that the above named Dhrs/ petitioners have filed the above EP and EA for reliefs mentioned therein., against you and that the said EP and EA stands posted to **04-08-2025** for your appearance. On that you have to appear in person or through an Advocate **at 10.30 AM** before the Court referred above. Otherwise the above case will be decided exparte.

(By Order of the Court)

TANTRAVAHI SUBBA RAO
R.V.G.SUBBA RAO (MANI BABU)
Advocates for Plaintiff
Ramachandrapuram
Dt: 24-07-2025
E.G.Dist.
Cell: 9948019388

PUBLICATION

In the Court of the Hon'ble IInd Addl. Dist Court, Amalapuram
I.A. No. 1352 of 2024
O.S. No. 35 of 2024

Between:
Saladi Ramakrishna, S/o. Swaminaidu, D.No. 16-181/1, Swaminaidu Nagar, Kothapeta Village and Mandal.
...Petitioners/ Plaintiffs

Vs

Nimmagadda Srinivasa Rao, S/o. Sree Venkateswarlu, D.No. 1-10-1A/2, Prakash Street, Sriram Nagar, Kakinada, Kakinada Urban Mandal.
...Respondent/ Defendant

The above named Petitioner/ Plaintiff has instituted the above I.A. No.1352 of 2024 seeking attachment of property and O.S. No. 35 of 2024 for recovery of the suit amount against you, and the same stands posted **to 19-09-2025 at 10.30 AM** for your appearance. You are hereby required to appear personally or through advocate attend before this Hon'ble Court at 10.30 AM and file your objections if any, failing which the matter will be heard and determined in your absence exparte as per law.

//By the Orders of the Hon'ble Court//

M.ADINARAYANA RAO
Amalapuram
Advocate, Amalapuram
Dt.20-07-2025
Cell: 9848059496